SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక    తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక    తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 300 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 08, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5



## అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్ తో మాట్లాడిన శుభాంశు శుక్లా

- ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా
- యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు
- ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో చైర్మన్ కు వివరణ
- ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో

2లో

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
# కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!

- ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ
- తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి
- క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్

**జులై 07, సమయం న్యూస్, ఢిల్లీ :** తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన

తరువాయి 2లో





2లో

## ఐసీసీ సీఈఓగా
## సంజోగ్ గుప్తా నియామకం

- ఐసీసీ నూతన సీఈఓగా ఇవాళ బాధ్యతలు స్వీకరించిన సంజోగ్ గుప్తా
- ప్రపంచవ్యాప్త నియామక ప్రక్రియ ద్వారా ఏకగ్రీవంగా ఎంపిక
- స్టార్ స్పోర్ట్స్ హెడ్‌గా, ఐపీఎల్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిన అనుభవం
- ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడమే ప్రధాన లక్ష్యమన్న గుప్తా

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి




- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు

**జులై 07, సమయం న్యూస్, అమరావతి :** టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని

తరువాయి 2లో

# పేదలందరికీ ...
# ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం



- కేసీఆర్ రూ.కోట్లతో ప్రగతిభవన్ నిర్మించారు.. పేదలకు మాత్రం ఇళ్లు కట్టించలేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హరీశ్‌రావు ఆరోపణలు అర్థరహితం: జూపల్లి

**జులై 07, సమయం న్యూస్, నాగర్‌కర్నూల్, అమ్రాబాద్, అచ్చంపేట :** ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో చెంచులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.కోట్లతో ప్రగతిభవన్ నిర్మించారని, గులాబీ చొక్కా వేసుకున్నవారికే రెండు పడకగదుల

తరువాయి 2లో




## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ 'టారిఫ్' హెచ్చరిక..
## స్పందించిన చైనా

- బ్రిక్స్ దేశాలకు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- అమెరికాకు వ్యతిరేకంగా వెళ్తే 10 శాతం అదనపు సుంకాలు
- ట్రంప్ ప్రకటనపై వెంటనే స్పందించిన చైనా
- సుంకాల పోరులో విజేతలు ఉండరన్న డ్రాగన్

బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ

తరువాయి 2లో

# పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. పేదలకు మాత్రం ఇళ్లు కట్టించలేదని విమర్శించారు. తాము మాత్రం పార్టీలు, మతాలు, కులాల గురించి అడగకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. గత సీఎం వరి వేస్తే ఉరి అన్నారని, తమ ముఖ్యమంత్రి సన్నాలకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నారని తెలిపారు.

* **ఇళ్ల కోసం ఎవరికీ డబ్బులివ్వొద్దు: జూపల్లి**

రెండు పడకగదుల ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మభ్యపెట్టారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని స్పష్టం చేశారు. మన్ననూర్‌లో చెంచులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం, అనంతరం అచ్చంపేటలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు చేయడం అర్ధరహితమని జూపల్లి కృష్ణారావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలపై హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఖండించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి చాటుకోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. "భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదు. కాగితాలపై జిల్లా ఆయకట్టును 4.60 లక్షల ఎకరాలకు పెంచారు తప్ప నీటి విడుదలకు అవసరమైన పనులు చేపట్టలేదు. కాలువల వెడల్పు పెంచకుండా, మోటార్లు ఏర్పాటు చేయకుండా సాగునీరు అందించడం ఎలా సాధ్యం? ప్రస్తుతం ఉన్న ఐదు మోటార్లలో మూడు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతా రెండింటికి మరమ్మతు చేపట్టాలంటే తాగు, సాగునీటి సరఫరా నిలిపివేయాల్సి ఉంటుంది. పాలమూరు ఎత్తిపోతలకు అనుమతులు సాధించి... ఆ నీటిని కేఎల్ఐకి మళ్లించి నాగర్‌కర్నూల్, వనపర్తి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలకు అందిస్తాం. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు కేటాయించి... పాలమూరును విస్మరించారు. తప్పుడు ఆరోపణలతో పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదు" అని జూపల్లి హెచ్చరించారు. మన్ననూర్ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తనకు ఫోన్ చేయాలని చెప్పారు. కార్యక్రమాల్లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

* **ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

* **ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన**

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్ధిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్‌కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్ తో మాట్లాడిన శుభాంశు శుక్లా

భారత ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో చైర్మన్ వి. నారాయణన్‌తో మాట్లాడారు. యాక్సియమ్4 (ఏఎక్స్4) మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో చైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి చైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు.

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ 'టారిఫ్' హెచ్చరిక.. స్పందించిన చైనా

బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించే ఏ దేశంపైనైనా సరే 10 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బ్రెజిల్‌లో బ్రిక్స్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సులో భారత ప్రధానమంత్రితో పాటు ఇతర సభ్య దేశాల నేతలు అమెరికా సుంకాల విధానాన్ని పరోక్షంగా ప్రస్తావించిన నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది. ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలపై చైనా స్పందించింది. సుంకాల యుద్ధంలో ఎవరూ విజేతలుగా నిలవరని, తాము ఘర్షణను కోరుకోవడం లేదని పునరుద్ఘాటించింది. రక్షణాత్మక వాణిజ్య వైఖరి సరైంది కాదని చైనా పేర్కొంది. గతంలో అమెరికా-చైనాల మధ్య తీవ్రమైన వాణిజ్య యుద్ధం నడిచినప్పటికీ, ఆ తర్వాత కుదిరిన ఒప్పందంతో అది తాత్కాలికంగా సద్దుమణిగింది. కాగా, బ్రిక్స్ కూటమిపై ట్రంప్ ఇటీవల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆడుకోవాలని చూస్తే, వాణిజ్యపరంగా వారిని దెబ్బతీస్తానని బెదిరించారు. "నా హెచ్చరికలతోనే బ్రిక్స్ ప్రతిపాదన బలహీనపడింది. ఒకవేళ వారు మాకు వ్యతిరేకంగా ముందుకెళితే 100 శాతం సుంకాలు వేస్తాను. అప్పుడు నా దగ్గరకే వచ్చి వేడుకుంటారు" అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ప్రారంభమైన బ్రిక్స్ కూటమిలో ఇటీవల ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా సభ్య దేశాలుగా చేరాయి.

# నెల్లూరు రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

* **నెల్లూరులోని ప్రఖ్యాత బారాషహీద్ దర్గాను సందర్శించిన మంత్రి నారా లోకేశ్**
* **మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి**
* **దర్గాలోని 12 మంది అమరవీరుల సమాధులపై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు**
* **స్వర్ణాల చెరువులో 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించిన లోకేశ్**
* **పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడి**
* **ఆర్ధిక ఇబ్బందులున్నా ఈ వేడుకకు ప్రాధాన్యం ఇచ్చామని స్పష్టం**



రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరులో జరిగిన ప్రఖ్యాత రొట్టెల పండుగలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాను లోకేశ్ సందర్శించారు. అక్కడ ఆయనకు ముస్లిం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికి, గలఫ్‌తో సత్కరించారు. అనంతరం, మహ్మద్ ప్రవక్త అనుచరులైన 12 మంది అమరవీరుల చిహ్నాలపై ఆయన చాదర్‌ను కప్పి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత, పండుగలో ప్రధాన ఘట్టమైన రొట్టెల మార్పిడి కార్యక్రమంలో భాగంగా లోకేశ్ స్వర్ణాల చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ భక్తులతో కలిసి 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ప్రభుత్వం ఈ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తన ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

# ఐసీసీ సీఈఓగా సంజోగ్ గుప్తా నియామకం

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా సంజోగ్ గుప్తా నియమితులయ్యారు. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఐసీసీ చరిత్రలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. ప్రపంచ క్రికెట్‌ను పరివర్తనాత్మక భవిష్యత్తు వైపు నడిపించేందుకు సంజోగ్ గుప్తాకు స్వాగతం పలుకుతున్నట్లు ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నియామకం కోసం ఐసీసీ మార్చిలో ప్రపంచవ్యాప్త ప్రక్రియను ప్రారంభించింది. నామినేషన్స్ కమిటీ పలువురు అభ్యర్థులను పరిశీలించి, చివరికి సంజోగ్ గుప్తా పేరును ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుకు ఐసీసీ ఛైర్మన్ జైషా ఆమోదం తెలపగా, ఐసీసీ బోర్డు దీనిని ధ్రువీకరించింది. "సంజోగ్ గుప్తా నియామకాన్ని ప్రకటించడం సంతోషంగా ఉంది. క్రీడా వ్యూహాలు, వాణిజ్యీకరణలో ఆయనకున్న అపార అనుభవం ఐసీసీకి అమూల్యమైంది. రాబోయే సంవత్సరాల్లో క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే మా ఆశయానికి ఆయన అనుభవం ఎంతగానో దోహదపడుతుంది" అని జైషా తెలిపారు. తన నియామకంపై సంజోగ్ గుప్తా స్పందిస్తూ... "ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మంది అభిమానులున్న క్రికెట్‌కు సేవ చేసే అవకాశం రావడం గర్వంగా ఉంది. లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం ద్వారా క్రీడను మరింత ముందుకు తీసుకెళ్తాను" అని అన్నారు. సంజోగ్ గుప్తా గతంలో జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించి, 2010లో స్టార్ ఇండియాలో (ప్రస్తుతం జియోస్టార్) చేరారు. అక్కడ స్పోర్ట్స్ విభాగానికి హెడ్‌గా ఎదిగారు. ఐసీసీ ఈవెంట్లు, ఐపీఎల్ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలతో పాటు పీకేఎల్, ఐఎస్ఎల్ వంటి దేశీయ లీగ్‌ల విజయవంతంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# బీరన్న స్వామి బోనాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

వరంగల్ జూలై 7 (సమయం న్యూస్): బీరన్న స్వామి బోనాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి... ఆదివారం వరంగల్ నగరం లోని 12 వ డివిజన్ దేశాయిపేట, 42 వ డివిజన్ లోని రంగశాయి పేట బీరన్న స్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గార్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలందరికీ బీరన్న బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బీరన్న ఆశీస్సులు నగర ప్రజలందరి పై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత గుండు చందన పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు..





## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, జూలై 07(సమయం న్యూస్) : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట



ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

* **కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్, జూలై 07 (సమయం న్యూస్): ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో



మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

రాయపోల్, జూలై 7: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రం రాయపోల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ దుబ్బాక ఇన్చార్జి మైస రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి, సిద్దిపేట జిల్లా దిశా కమిటీ సభ్యులు భాగన్నగారి రవీందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడుతూనే వికలాంగుల పెన్షన్, గుండె జబ్బులు ఉన్న పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు మందకృష్ణ ఆలోచనేనన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం



సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ప్రధాన కార్యదర్శి టెంకంపేట నర్సింలు, ముంగిసపల్లి తాజా మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, ప్రచార కార్యదర్శి కొన్నింటి రాజు, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, అధికార ప్రతినిధి తుడుం ప్రశాంత్, నర్సింగారావు, గ్రామ అధ్యక్షులు తిప్పారం శ్రీకాంత్, తుడుం ప్రకాష్, కూచిగారి మధు, మాసాన్ పల్లి కనుకయ్య, స్వామి, ఉషణగల్ల ఎల్లయ్య, లక్ష్మణ్, గుని కుమార్, దయ్యాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అందిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

: **కమీషనర్ ఆర్.వి.కర్ణన్**

* **జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 200 ఆర్జీలు**

హైదరాబాద్, జూలై 07(సమయం న్యూస్): ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడిలు కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 74 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 37, ట్యాక్స్ సెక్షన్, హౌసింగ్ విభాగాలకు 7 చొప్పున, విజిలెన్స్ విభాగానికి 5, ఇంజనీరింగ్ విభాగానికి 4, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి 3, ఫైనాన్స్ 2, లీగల్, ఎల్.డబ్ల్యూ.ఎస్, అడ్మిన్, యు.బి.డి, యు.సి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 126 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 55, శేరిలింగంపల్లి జోన్ లో 28, సికింద్రాబాద్ జోన్ లో



27, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఫిర్యాదు అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ లు రఘు ప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, గీత రాధిక, మంగతాయారు, సిసీపీ శ్రీనివాస్, సి ఈ సహదేవ్ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సిసిపి గంగాధర్, బి వెంకన్న, ప్రదీప్, రంజిత్, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గన భాను, అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్ ఉమ ప్రకాశ్, యు బి డి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, విద్యుత్ ఈ ఈ మమత, యుసిడి పిడి దేవేందర్ రెడ్డి, ఈ ఈ లేక్స్ నారాయణ, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈ ఈ లు పి.వి రమణ, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సిందే

* **జిన్నారం ను మున్సిపాలిటీగా మార్చొద్దని రాళ్లకత్వ గ్రామ ప్రజల నిరసన**
* **మున్సిపాలిటీ పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బంది పాలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమా..?**

పటాన్ చెరు (జిన్నారం), జూలై 7, సమయం న్యూస్ : జిన్నారం ను మున్సిపాలిటీగా మార్చే విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సిందేనని రాళ్లకత్వ గ్రామ ప్రజలు సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీ గా ప్రభుత్వం ప్రకటించడంపై మండలంలోని రాళ్లకత్వ



గ్రామంలో పెద్ద ఎత్తున రోడ్డు పైకి వచ్చిన గ్రామ ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మున్సిపాలిటీ నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బందుల పాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమా అని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని గ్రామాలను మున్సిపాలిటీగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని రాళ్లకత్వ గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం సరికాదని రాళ్లకత్వ గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో చిన్న సన్నకారు రైతులు, రైతు కూలీలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారన్నారు. మా గ్రామం గ్రామపంచాయతీ హోదాను కోల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామకంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న ఇబ్బందులు తప్పవని వారు వాపోయారు. రైతులకు వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజల అభిప్రాయం పరిగణలోకి తీసుకొని జిన్నారంను మునిసిపాలిటీగా మార్చే నిర్ణయంపై ఆలోచించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ లో క్రీడా శాఖ మంత్రి బి సి శాఖ మంత్రి పర్యటన

కరీం నగర్ జులై 7 (సమయం న్యూస్): సోమవారం కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో సందర్శించారు. నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించి, యోగా మరియు జిమ్నాస్టిక్స్ హాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎండీ సోని బాల దేవి ఎమ్మెల్యేలు విజయ రమణ రావు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్ కరీంనగర్ కలెక్టర్ పామేల సత్పతి, స్పోర్ట్స్ అథారిటీ



డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ డా. రవితేజ, ఇంజనీర్ అశోక్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ భాష డివైఎస్ఓ నరేందర్ సుడా చైర్మన్ నరేందర్ మరియు పలువురు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ ఆలయ అభివృద్ధికి కృషి

* **కళ్యాణ మండపం, షాంపింగ్ కాంప్లెక్స్, వంటశాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం**
* **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు, జూలై 7, సమయం న్యూస్ : పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం గణేష్ గడ్డ దేవాలయాన్ని సందర్శించి శ్రీ సిద్ధివినాయక స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రామ



ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపులా నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులకు కల్పనకు కృషిచేయాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్, వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణ మండపం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్య నిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

- **మంగంపేట గ్రామస్తుల అభ్యర్థన**

పటాన్ చెరు (జిన్నారం), జూలై 7, సమయం న్యూస్ : జిన్నారం మండలంలోని మంగంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బెస్ట్ వెంచర్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం జిన్నారం తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 36 లో ఏర్పాటు చేస్తున్న వెంచర్లు అనేక అవకతవకలు ఉన్నాయని, గ్రామంలోని రామాలయ భూమికి అడ్డుగా దారిని ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇట్టి విషయాలపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, జిల్ల రవీందర్, వెంకటేష్, శ్రీకాంత్, కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



## రాయపోల్ ఎస్సైగా మానస బాధ్యతలు స్వీకరణ



రాయపోల్, జూలై 7: రాయపోల్ మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కుంచం మానస సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమమద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇది వరకు పని చేసిన ఎస్ఐ రఘుపతి గజ్వేల్ కు బదిలీ పై వెళ్లారు.



## ట్రైన్ కింద పడి 30 గొర్రెలు మృతి..

వరంగల్ జిల్లా: నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోల్ 74 రైల్వే గేట్ వద్ద దాదాపు 30 గొర్రెలు రైలుబండి కింద పడి మృతి చెందడం జరిగింది. స్థానిక (పెద్దకొర్పోల్) గ్రామానికి చెందిన ఆలకుంట సాయికిరణ్ గొర్రెలుగా గుర్తింపు...



మొహరం పండుగ సందర్భంగా తెలంగాణలోనే పేరుగాంచిన జిల్లాలోని రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ ఆలయం ను సోమవారం దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

*ఆదిలాబాద్ జులై 7(సమయం న్యూస్)*



## జిల్లా కలెక్టర్ ను కలిసిన టీజీ ఓ ఎస్ ప్రతినిధులు

హైదరాబాద్, జులై 7 (సమయం న్యూస్) : హైదరాబాద్ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ శ్రీమతి హరిచందన దాసరిని కలిసి, కలెక్టరేట్ లో తెలం గాణా గెజిటెడ్ అధికారులు సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణా గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ కార్యాలయానికి వసతి కోసం భూమి కేటాయింపుచేయాలని వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు అందజేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అసిసియేషన్ ప్రతినిధులు అడిగిన విన్న పానికి సానుకూలంగా స్పందించి వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌తో కలిసిన ప్రతినిధి బృందంలో అధ్యక్షుడు శ్రీ ఎం.బి. కృష్ణ యాదవ్, శ్రీమతి ఎంజుల రెడ్డి ఉపాధ్యక్షురాలు, శ్రీ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి, శ్రీ ఎంవి రమణ కోశాధికారి మరియు ఇతర ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పై రాజకీయాలు వద్దు

* పార్టీలకతీతంగా మండల ప్రజల ప్రయోజనం
* బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

పటాన్ చెరు (గుమ్మడిదల), జూలై 7, సమయం న్యూస్ : డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరిద్దామని, ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులతో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నల్లవల్లి ప్యారా నగర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న



నిరసన కార్యక్రమాలలో మేము మొదటి నుండి రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇట్టి విషయమే ప్రజలకు సమాచారం ఇచ్చామని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలని, రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమిష్టిగా పోరాటం కొనసాగించాలని ఆయన అన్నారు. సోషల్ మీడియా గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలగవచ్చని హెచ్చరిస్తూ, అందరం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

* విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.
* లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు.
* కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం.
* జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.
* పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
* రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
* ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.
* గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు.
* రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.







వాజేడు జులై 7 (సమయం న్యూస్) : నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసు కుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్క జొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించక పోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు. చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్. ని అభినందిచారు. ఐదారు కంపెనీల వారం zదరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు. ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని, ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారు.

# విలీన గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతాం

* పటేల్ గూడా పరిధిలో 1.10 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
* పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (అమీన్పూర్) జూలై 7, సమయం న్యూస్ : పటాన్ చెరు నియోజకవర్గ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడా, హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో 1.10 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు మొదట ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సైతం అర్హులకు మాత్రమే అందజేస్తామని ఆయన తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.



కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net


# హకిమ్ పేట్ స్పోర్ట్స్ స్కూల్ కు బస్సు సర్వీస్ పునరుద్ధరణ

* క్రీడా మంత్రి ఆదేశంతో అధికారుల సత్వర చర్యలు
* తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల హాకీంపేట కు బస్సు సర్వీసు పునరుద్ధరణ.



హైదరాబాద్ జులై 7 (సమయం న్యూస్) : స్పోర్ట్స్ స్కూల్ రోయింగ్ విద్యార్థి క్రీడాకారులు ప్రతిరోజు ప్రాక్టీస్ చేసుకోవడానికి హుస్సేన్ సాగర్ రాకపోకలు చేస్తుంటారు. ఉదయం ఐదు గంటలకు స్పోర్ట్స్ స్కూల్ నుంచి ప్రారంభమై హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ రోయింగ్ వద్దకు చేరుకొని శిక్షణ అనంతరం మరి తిరిగి 9:30 కు పాఠశాలకు చేరుకోవాలి. 9 45 నుండి వారికి క్లాసులు ప్రారంభమవుతాయి. గత ఐదు సంవత్సరాల క్రితము స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన బస్సు పాడైపోయింది. దానిని రిపేరింగ్ చేయించక లేదా ప్రైవేటు బస్సు వారి కోసం ఏర్పాటు చేయక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నోసార్లు ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో మంత్రులకు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హకింపేట్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించగా పలువురు విద్యార్థులతో పాటు స్పోర్ట్స్ స్కూల్ అధికారులు మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన క్రీడా శాఖ మంత్రి వెంటనే బస్సును పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సును శిక్షణ నిమిత్తం వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనితో ప్రతినిత్యం బస్సు కోసం హకింపేటలో హుస్సేన్ సాగర్ వద్ద పడి కాపులు కాసే విద్యార్థుల సమస్యకు తెరపడింది.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

రాయపోల్. జూలై 7: రాయపోల్ మండలం ముంగిసపల్లి ఎస్సీ కాలనీ లో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు నర్లింగ యాదగిరి జెండాను ఎగరవేశారు.అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కొనింటి రాజు, ఉపాధ్యక్షులు మద్దూరి నాగరాజు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు కొన్నింటి నరసింహులు, జోగు దుర్గయ్య, కొన్నింటి ఎల్లం, మన్నే ప్రభాకర్, నవీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓటరు జాబితా సవరణ సజావుగా సాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

* 2.88 కోట్లు (36.47%) గణన ఫారమ్‌లు సేకరించబడ్డాయి
* ఈ సి ఐ నెట్ Tలో 11.26% అప్‌లోడ్ చేయబడ్డాయి
* గత 24 గంటల్లో 1.18 కోట్ల ఫారమ్‌లు సేకరించబడ్డాయి

న్యూఢిల్లీ జులై 7 (సమయం న్యూస్): బీహార్‌లో భారత ఎన్నిక ల సంఘం ఆధ్వర్యంలో జరుగుతునా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) సజావుగా కొనసాగుతున్నది. భారత ఎన్నికల కమిషన్ 24.06.2025 నాటి ఆదేశం ప్రకారం అమలు చేయబడుతోంది. ఆగస్టు 1, 2025న జారీ చేయబడే డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో గణన ఫారమ్‌లు అందుకున్న వ్యక్తుల పేర్లు నమోదు అవుతుంది.. ఓటర్ల చురుకైన సహకారంతో ఈ ప్రక్రియ సజావుగా విజయవంతంగా కొనసాగుతున్నది. సోమవారం (7 జులై) సాయంత్రం 6.00 గంటల నాటికి, బీహార్‌లోని మొత్తం 7,89,69,844 (దాదాపు 7.90 కోట్లు) ఓటర్లలో 2,87,98,460 గణన ఫారాలు అంటే 36.47 శాతం అందాయి. జూన్ 24, 2025 నాటికి వీరి పేర్లు నమోదు అయ్యాయి. గత 24 గంటల్లో అంటే (జూలై 6) నిన్న సాయంత్రం 6.00 గంటల నుండి 1,18,49,252 గణన ఫారాలు సేకరించబడ్డాయి. ఫారమ్‌ల సమర్పణకు చివరి తేదీకి ఇంకా 18 రోజులు మాత్రమే గడువు కలదు. జూలై 7 సాయంత్రం 6.00 గంటల వరకు అప్‌లోడ్ చేయబడిన దాదాపు 7.90 కోట్ల మంది ఓటర్లలో 11.26 శాతం మందితో పాటు ఫారమ్‌ల అప్‌లోడింగ్ కూడా ఏకకాలంలో జరుగుతోంది. పాక్షికంగా నింపిన ఫారమ్‌లను ECI పోర్టల్ (https://voters.eci.gov.in)లో మరియు ECINET యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు నింపిన ఫారమ్‌లను ఓటరు స్వయంగా ECINET యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఓటర్లు తమ గణన ఫారమ్‌లను పూరించడానికి మరియు వాటిని సేకరించడానికి 77,895 BLOలు ఇంటింటికీ వెళుతున్నారు. అదనంగా, ఈ ప్రక్రియను సజావుగా మరియు సకాలంలో పూర్తి చేయడానికి 20,603 BLOలను నియమిస్తున్నారు. SIR ప్రక్రియలో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్న మరియు దుర్బల జనాభాకు సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వ అధికారులు, NCC క్యాడెట్‌లు, NSS సభ్యులు మొదలైన దాదాపు 4 లక్షల మంది వాలంటీర్లు కూడా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. అంతేకాకుండా, 243 ACలు, 963 AEROలు, 38 DEOలు మరియు రాష్ట్రంలోని CEOలను కవర్ చేసే 239 EROలు ఓటర్లు తమ ఫారమ్‌లను సమర్పించడానికి వీలుగా క్షేత్ర స్థాయిలో ఉన్నారు. వివిధ రాజకీయ పార్టీలు నియమించిన 1,54,977 బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు) కూడా SIR ప్రక్రియలో చురుకైన మద్దతును అందిస్తున్నారూ..



## సీనియర్ జర్నలిస్ట్ దత్తురెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

* రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
* దత్తు రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనైన మంత్రి
* దత్తురెడ్డి కుటుంబానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం..
* దత్తు రెడ్డి భార్యకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని హామీ



కామారెడ్డి జిల్లా,పిట్లం జూలై 7 (సమయం న్యూస్) : సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తురెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసానిచ్చారు. ఆయన కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెర్వు గ్రామానికి చెందిన దత్తురెడ్డి (37) ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన స్వగ్రామం అయిన మద్దెల చెర్వు గ్రామానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి దత్తురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న దత్తురెడ్డి భార్య, తల్లిని ఓదార్చారు. ఆయన భార్య ప్రియాంకకు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్టు దత్తు రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు. మంత్రి వెంట ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీ కాంత రావు,సంజీవ్ రెడ్డి,నల్గొండ సీనియర్ జర్నలిస్టులు,తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లకు తప్పని ట్రబుల్

* ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు
* మండిపడుతున్న కాలనీవాసులు



వెల్దుర్తి జూలై 7, (సమయం న్యూస్): గత ప్రభుత్వం ఉన్న సమయంలో వెల్దుర్తి మండల కేంద్రానికి రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారులకు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో మంజూరు చేసింది అప్పటి నుండి వాటిలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు నిరుత్సాహంగానే ఉంటున్నారు. కారణం ఏంటంటే, అట్టి డబుల్ బెడ్ రూములు ఇండ్లకు కనీసం నడవడానికి రోడ్లు కూడా లేవని నివాసముంటున్న లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అయినా కనీసం కాలనీలో రోడ్లు డ్రైనేజీలు బాగుపడతాయి అనుకున్నా కాలనీవాసులకు నిరాశే మిగిలింది. వర్షాకాలం మొదలైందంటే కాలనీవాసులో భయాందోళనలకు గురవుతున్నారు, ఎందుకంటే వర్షం పడితే కాలనీలకు నడవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని, అలాగే చీకటైతే పాములు, తేలు, తిరగడంతో చిన్న పిల్లలు ఉన్నవారు ఎక్కువ ఆందోళన చెందుతున్నారని కాలనీవాసులు చెబుతున్నారు. అంతేకాకుండా దోమల వలన కూడా మలేరియా డెంగు వచ్చే ప్రమాదం పొంచి ఉందని అధికారులు మా మనోవేదనను గుర్తించి కాలనీకి సంబంధించిన రోడ్డును నీరు ఆగకుండా సీసీ రోడ్డును మంజూరు చేయించి వేయించాలని గ్రామస్తులు కోరుచున్నారు. డబుల్ బెడ్ రూమ్ లలో సరైన సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిసిరోడ్లు, మురికి కాలువలు, వీధి లైట్లు, వంటి సమస్యలు కాలనీలో ఉన్నాయి. అంతేకాకుండా కనీసం గ్రామపంచాయతీ రికార్డులలో కూడా ఇట్టి ఇండ్ల నంబర్లు నమోదు చేయక పోవడం గమనార్హం. ప్రతి వర్షాకాలం సీజన్లో ఇటువంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నామని ఎన్నోసార్లు చెప్పిన ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## స్నాతకోత్సవాన్ని బాధ్యతాయుతమైన
# ప్రపంచంలోకి ఒక నిర్వచనాత్మక పరివర్తనగా అభివర్ణించారు

* తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ






వరంగల్ జులై,7 (సమయం న్యూస్) : తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు వరంగల్ మరియు హన్మకొండ జిల్లాలను సందర్శించి కాకతీయ విశ్వ విద్యాలయం క్యాంపస్‌లో జరిగిన 23వ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. గవర్నర్ తన ప్రసంగంలో గ్రాడ్యుయేషన్ విద్యార్థులను మరియు పతక విజేతలను అభినందించారు, ఈ స్నాతకోత్సవాన్ని బాధ్యతాయుతమైన ప్రపంచంలోకి ఒక నిర్వచనాత్మక పరివర్తనగా అభివర్ణించారు. "మీరు కేవలం డిగ్రీలను అందుకోవడం మాత్రమే కాదు, దేశం యొక్క నమ్మకాన్ని కూడా అందుకుంటున్నారు" అని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, 2023లో దాని A+ NAAC అక్రిడిటేషన్ మరియు 2024లో దాని NIRF ర్యాంకింగ్‌ను ఆయన గుర్తించారు. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల జాతీయ స్థాయిలో 84వ స్థానంలో ఉంది మరియు విశ్వవిద్యాలయం UI గ్రీన్ మెట్రిక్ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానాన్ని పొందింది, తెలంగాణలో అగ్రస్థానంలో ఉంది. తరువాత, హనుమకొండలోని ఐడిఓసిలో వరంగల్ మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్లతో గవర్నర్ ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహించారు, టిబి నిర్మూలన ప్రయత్నాల పురోగతిని సమీక్షించారు. స్థానిక పరిపాలనలు మరియు ఆరోగ్య శాఖల సహకార పనిని ఆయన ప్రశంసించారు మరియు టిబి రహిత భారతదేశం అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి అవగాహన, ముందస్తు రోగ నిర్ధారణ మరియు సమాజ నిశ్చితార్థం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. హనుమకొండ మరియు వరంగల్‌లోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖలు టిబికి వ్యతిరేకంగా పోరాటంలో సంబంధిత జిల్లా పరిపాలనలతో చురుకుగా సహకరించాలని ఆయన కోరారు. ఒక సంవత్సరం పాటు 10 మంది టిబి రోగులకు నెలవారీ ఆహార బుట్టలను అందించడానికి ₹60,000 విరాళంగా ఇచ్చినందుకు ఎంగల ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎంగల వెంకట్ రామ్ రెడ్డిని గవర్నర్ అభినందించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద మరియు శ్రీమతి స్నేహ శబరీష్ మరియు ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

* అందించిన మాజీ ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

పటాన్ చెరు (గుమ్మడిదల), జూలై 7, సమయం న్యూస్ : గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పెద్దంగల సాయిలు కుటుంబానికి మాజీ ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సోమవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దంగల సాయిలు మృతి ఆయన కుటుంబానికి తీరని లోటు అని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయాన్ని పెద్దం గల పోచమ్మకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దంగల మహేష్, యాదగిరి, శివరాములు, సాయిలు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న గుట్ట లో ఉన్న పోచమ్మ ఆలయం విస్తరణ అభివృద్ధి పనులకు సహకరించిన GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!



జులై 7 (సమయం న్యూస్) : మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ (వీరన్న గుట్ట) శ్రీ శిరిడి సాయి నగర్ కాలనీ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ముందుగా వస్తున్న బోనాల పండుగ దృశ్య కాలనీ వాసులకు మరయు వివిధ కాలనీ నుండి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గుడి ఆవరణ విస్తరణ అభివృద్ధి పనులకు GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారిని తమవంతు సహాయ సహకారాలు అందించాలని తమ విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించాలని కోరడంతో, వెంటనే కార్పొరేటర్ గారు అక్కడికి వెళ్లి ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించి, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకొని తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ఉపయోగించే (IRON ROD) సీకులను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కార్పొరేటర్ గారితో టెంకాయ కొట్టించి పనులు ప్రారంభించడం జరిగింది.

# వికలాంగుల ఆర్థిక పునరావాసం కోసం 100% సబ్సిడీతో రూ. 7.50 లక్షల మంజూరు

* **జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలు పంపిణీ**




ఆదిలాబాద్, జులై 7 (సమయం న్యూస్) : మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల శాఖ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాన్‌బ్యాంక్ లింక్డ్ స్కీమ్ కింద వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కిందజిల్లా స్థాయి కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి, అర్హులైన (15) మందికి ఎంపిక చేసి, మొత్తం రూ. 7,50,000/ (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) 100% సబ్సిడీగా మంజూరు చేయబడింది. ప్రతి లబ్ధిదారుడికి ఒక్క యూనిట్ చొప్పున సబ్సిడీ కింద మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ శ్రీమతి ఖుష్బూ గుప్తా తో కలిసి లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో dwo మిల్కా పలువురు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా వికలాంగులు స్వయం ఉపాధి అవకాశాలను పొందే విధంగా ముందడుగు వేస్తారని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశమని, సూచించారు.



## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటల బీమా అమలు చేసి రైతులను రక్షించాలి!!

శివంపేట్, జూలై 7, సమయం న్యూస్ : తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరపున జిల్లా కలెక్టర్ ను కలిసి అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల విన్నపాన్ని మన్నించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకమును తక్షణమే అమలుపరిచి రైతులను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతు రక్షణ కమిటీ తరపున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, మిరియాల చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు లంబ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

* **పి. ప్రావీణ్య. జిల్లా కలెక్టర్**
* **స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.**
* **త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ పంపండి.**
* **గత ఏడూ కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలి**
* **వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలి**
* **జిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్**



సంగారెడ్డి జులై7(సమయం న్యూస్) : ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చేపట్టిన ఉపాధి పథ కాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా మహిళ సమైక్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రత్యేక జిల్లా సమైక్య సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరా మహిళ క్యాంటీన్లు, పెట్రోల్ పంపు, స్వయం ఉపాధి పథకాలు విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మహిళా సమైక్య పై, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు మహిళా సమైక్య సభ్యులు కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ పథకాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. కొత్త ఎంటర్ప్రైజెస్ లాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మహిళలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వ్యాపారాల విజయవంతంగా నడిచేందుకు వ్యాపార మెలకువలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలు మంచి లాభాలు వచ్చే వ్యాపారాలు నిర్వహించి అభివృద్ధి చెందాలన్నారు. కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు బ్యాంకు లింకేజీ స్వయం ఉపాధి పథకాల గ్రౌండింగ్ తదితరు అంశాలపై మాట్లాడారు. వచ్చే ఏడాది కాలంలో మహిళలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంక్షేమం కోసం స్వయం ఉపాధి పథకాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని, గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, ఈ ఏడాది కన్నా వచ్చే సంవత్సరం ఇంకా మెరుగైన అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందుకు స్వయం ఉపాధి పథకాల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలనిఅన్నారు. జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామ స్థాయిలలో ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న నియోజకవర్గ ప్రత్యేక మహిళా సమైక్య సమావేశంలో వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ, బ్యాంకు రుణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా కనీసం పదవ తరగతి చదివేల చూడాల్సిన బాధ్యత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది పై ఉందన్నారు. ప్రస్తుతం ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నందున స్వయం సహాయ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున అడ్మిషన్ పొందేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఏపిఎమ్, డీపీఎంలు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ డి ఆర్ డి ఓ జ్యోతి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్, ఏపీఎం లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మెయిన్ రోడ్డు పక్కనే కంచలేని ట్రాన్స్ఫార్మర్ పొంచి ఉన్న ప్రమాదం !!!!

* **విద్యుత్ నియంత్రిక ఆదమరిస్తే బాటసారూలకు ప్రమాదకరం !!!!**

శివంపేట్, జులై 7 (సమయం న్యూస్) : శివంపేట్ మండలంలోని ఉసిరికా పల్లి నుండి వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి బిమ్లతాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శంకర్ తండాలో రోడ్డు నుండి అడుగు దూరంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ బాట సారులకు ప్రమాదకరంగా ఉంది. ఈ విద్యుత్ నియంత్రిక రహదారికి కొద్దిగా దూరంగా పెట్టి చుట్టూ రక్షణ కంచే పెట్టవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. అటువైపు వెళ్లే బాట సారూలు మూగజీవులకు దగ్గర వెళ్లే ప్రమాదం సంభవించే అవకాశం కలదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుకి దూరంగా పెట్టి విద్యుత్ నియంత్రికా చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేయాలని శంకర్ తండా వాసులు బాటసారులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణానికి బాసటగా ఎస్ హెచ్ జి గ్రూపులకు 12 కోట్లు మంజూరు

* **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి... పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్..**




సంగారెడ్డి జూలై7 (సమయం న్యూస్) : ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు మంజూరైన గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన ఇండ్లకు పది రోజుల లోపు గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్, మండల పరిషత్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంజీరైన ప్రతి ఇంటికి ముగ్గు వేసి జియో ట్యాగ్ చేయాల్సిందిగా సూచించారు. జిల్లాలో మొత్తం 16559 ఇండ్లు కేటాయింపు జరగగా అందులో 14 529 ఇల్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 5768 ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తయింది. వాటిలో 692 ఇళ్లకు బేస్మెంట్ పనులు పూర్తయ్యాయి. బేస్మెంట్ పూర్తి చేసిన 532 ఇందిర ఇళ్ల లబ్ధిదారులకు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మహిళా స్వయం సహాయ సంఘాలకు (SHG), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 12 కోట్ల రూపాయలు విడుదలైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అధర్మ కలెక్టర్ చంద్రశేఖర్ గృహ నిర్మాణ శాఖ పీడి చలపతిరావు మండల పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఘన స్వాగతం పలికిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్లు

హనుమకొండ:జూలై 7(సమయం న్యూస్)వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం కాకతీయ యూని zవర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

# విద్యార్థుల FRS (ముఖ హాజరు) పై రాష్ట్ర టెక్నీషియన్ల పర్యటన



హన్మకొండ జులై 7(సమయం న్యూస్) : జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ గారు హనుమకొండ జిల్లా లోని పాఠశాలలను సందర్శించిన సమయంలో పరిశీలించిన సాంకేతిక సమస్యలను గుర్తించడానికి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ తెలంగాణ గారి కార్యాలయ టీజీ ఆన్లైన్ ముఖ హాజరు సిబ్బంది సుదర్శన్ మరియు ముఖేష్ ఈరోజు హనుమకొండ జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించారు. మూడు ప్రాథమిక పాఠశాలలు రెండు ఉన్నత పాఠశాలలు ఒక సీనియర్ సెకండరీ పాఠశాలను సందర్శించడం జరిగింది. మండల పరిషత్ సెకండరీ పాఠశాల మడికొండ, రాంపూర్, ఎలకతుర్తి,(ఎస్ సి కాలనీ,) జడ్ పి హెచ్ ఎస్ మడికొండ, రాంపూర్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎల్ పాఠశాలను సందర్శించారు. ముఖ హాజరు పరంగా సమస్యలను గుర్తించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వివరించడం జరిగింది. విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలి హాజరు ఏ విధంగా తీసుకోవాలి అన్న అంశాలని డెమోనిస్ట్రేషన్ చేయడం జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు జూమ్ సెషన్ లో మోడల్ స్కూల్ ఎల్కతుర్తి నుండి లైవ్ గా రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలో వివరించడం జరిగింది. వీరి వెంట అనుమకొండ జిల్లా ప్రణాళిక సమన్వయ కర్త బి మహేష్, ఉప ప్రణాళిక సమన్వయకర్త కె రఘు చందర్రావు పాల్గొన్నారు. చివరగా ఇంకా హాజరు లో తలెత్తున సమస్యలను వాటి పరిష్కారాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి గారికి వివరించడం జరిగింది.

# ప్రజావాణిలో 95 ధరఖాస్తులు

* **సి యం పర్యటనకి ఏర్పాట్లు చేయాలి....**
* **అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలి....**
* **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట జులై 7(సమయం న్యూస్): నూతన రేషన్ కార్డులు ప్రారంభించుటకి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి జూలై 14 న తిరుమలగిరి కి విచేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి యం పర్యటనకి సంబంధించి అధికారులకి కేటాయించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించి సి యం పర్యటనని విజయవంతం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా ఆర్జిదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 47, ఎంపిడిఓ లకి 13, డి పి ఓ 10, శాఖలకు సంబందించినవి 25 మొత్తం 95 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితతో ఈటల రాజేందర్ కీలక అనుచరుడి భేటీ!!

* ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన మేడ్చల్ బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి
* వెంకట్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి జాగృతిలో చేరతారనే ప్రచారం
* ఇటీవల తెలంగాణ బీజేపీ చీఫ్ గా రాంచందర్ రావు నియామకం



మేడ్చల్‌కు చెందిన బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు గట్టి మద్దతుదారుగా ఉన్నారు. ఆయన ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈటలకే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందని ఆయన ఆశించగా... అధిష్ఠానం అనూహ్యంగా రామచందర్‌రావును ఎంపిక చేయడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురైనట్లు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారని, బీజేపీకి రాజీనామా చేసి తెలంగాణ జాగృతిలో చేరబోతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదివరకే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయగా, ఇప్పుడు వెంకట్ రెడ్డి బాటలో మరికొంతమంది నేతలు పార్టీని వీడతారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఆ పార్టీ హైకమాండ్ రాంచందర్ రావును నియమించడం తెలిసిందే.

# తెలంగాణ గ్రూప్1 అంశం.. ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా

* తెలంగాణ గ్రూప్-1 కేసులో వాదనలు పూర్తి
* తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
* మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పిటిషన్లు
* మెయిన్స్ పత్రాలు మళ్లీ దిద్దాలని పిటిషనర్ల అభ్యర్థన
* లేదంటే పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్
* నియామకాలపై స్టే ఎత్తివేయాలని ఎంపికైన అభ్యర్థుల వాదన



తెలంగాణ గ్రూప్ 1 నియామక ప్రక్రియలో నెలకొన్న వివాదంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. పరీక్షల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పలు పిటిషన్లపై సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో గ్రూప్ 1 అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తమ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని వారు పిటిషన్‌లో కోరారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, గ్రూప్ 1 పరీక్షలను పూర్తిగా రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ నియామకాలపై జస్టిస్ రాజేశ్వరరావు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు కూడా పిటిషన్లు దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన ధర్మాసనం, తదుపరి తీర్పును వెల్లడించేంత వరకు రిజర్వ్‌లో ఉంచింది.

# కబడ్డీ ఆడిన తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

* సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం, శ్రీహరి పర్యటన
* స్థానిక మినీ స్టేడియాన్ని సందర్శించిన మంత్రులు
* క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు కబడ్డీ ఆడిన మంత్రులు
* తెలంగాణ కీర్తిని క్రీడల్లో విశ్వవ్యాప్తం చేస్తామన్న మంత్రులు
* కబడ్డీ ఆడిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, ఎండీ



రాజకీయ నాయకులు సాధారణంగా సభలు, సమావేశాల్లో కనిపిస్తుంటారు. అయితే, తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కబడ్డీ కోర్టులో దిగి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పర్యటనలో భాగంగా వారు స్థానిక మినీ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి క్రీడాకారులతో కలిసిపోయి వారిలో స్ఫూర్తిని నింపేందుకు స్వయంగా కబడ్డీ ఆడారు. మంత్రులతో పాటు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాలాదేవి కూడా కబడ్డీ ఆడారు. మంత్రులు మైదానంలోకి దిగి కబడ్డీ ఆడటంతో అక్కడున్న యువ క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పాటుపడతామని మంత్రులు పేర్కొన్నారు.

# గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

## కేటాయించిన శాఖలపై మంత్రి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

* గత పదేళ్లలో నాశనమైన శాఖలను తనకిచ్చారని ఆవేదన
* గొర్రెలు, బర్రెలతో తానేం చేయాలని సూటి ప్రశ్న
* ఇది తన అదృష్టమో, దురదృష్టమో అర్థం కావడం లేదన్న శ్రీహరి
* అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలపై కీలక ప్రకటనలు
* రాష్ట్రంలో కొత్తగా మూడు క్రీడా పాఠశాలల ఏర్పాటుకు హామీ



తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా దెబ్బతిన్న శాఖలను తనకు అప్పగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన ఐదు శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని చూస్తుంటే ఇది తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదని అన్నారు. "పశుసంవర్ధక శాఖ మొత్తం గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇచ్చి నన్నేం చేసుకోమంటారు? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని మంత్రి శ్రీహరి నిరాశ వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అంతకుముందు కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌తో పాటు, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

## హీరో అజయ్ దేవగణ్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్‌తో కీలక చర్చలు!

* ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
* బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ తో కీలక భేటీ
* తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై చర్చ
* మాజీ క్రికెటర్ కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం
* హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై మంతనాలు





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆయన బాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ దేవగణ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రంలో రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్రీకృతం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలోని తన నివాసంలో అజయ్ దేవగణ్ తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. ఈ ఫిల్మ్ సిటీలో ఏఐ (AI) టెక్నాలజీతో కూడిన వీఎఫ్ఎక్స్ (VFX), స్మార్ట్ స్టూడియోలు ఏర్పాటు చేయాలని, అలాగే ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌ను కూడా స్థాపించాలని అజయ్ దేవగణ్ ప్రతిపాదనలు అందజేశారు. భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి రేవంత్ భేటీ అయ్యారు. హైదరాబాద్ కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే అంశం వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ యూనివర్సిటీ దోహదపడుతుందని భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

* ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ
* కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
* గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
* ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

# నల్గొండ జిల్లాలో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

* ఏసీబీ వలలో డిప్యూటీ తహశీల్దార్
* షేక్ జావీద్ అరెస్ట్
* సీజ్ చేసిన వాహనాల విడుదలకు లంచం డిమాండ్
* రూ.లక్ష అడిగి, రూ.70 వేలకు బేరసారాలు
* బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు
* లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి



ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా కొందరు ఉద్యోగుల తీరు మారడం లేదు. తాజాగా నల్గొండ జిల్లాలో ఓ అవినీతి డిప్యూటీ తహసీల్దార్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసేందుకు రూ.70,000 లంచం డిమాండ్ చేసిన కేసులో జిల్లా పౌర సరఫరాల శాఖకు చెందిన డిప్యూటీ తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, మిర్యాలగూడ డివిజన్ పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న షేక్ జావీద్, అధికారులు స్వాధీనం చేసుకున్న మూడు వాహనాల విడుదలకు ఓ వ్యక్తిని లంచం డిమాండ్ చేశాడు. వాహనాలకు పంచనామా నిర్వహించి, కోర్టు నుంచి విడుదల ఉత్తర్వులు ఇప్పించేందుకు గాను తొలుత రూ.1,00,000 కావాలని అడిగాడు. ఆ తర్వాత బేరసారాలతో రూ.70,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. అయితే, లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అతని ఫిర్యాదు ఆధారంగా జూన్ 7న కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు, విచారణ జరిపి డిప్యూటీ తహశీల్దార్ షేక్ జావీద్‌ను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు.. ఉమ్మడి జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లు

తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్ఠం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక చర్యలు చేపట్టింది. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన టీపీసీసీ, తాజాగా 10 ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఇప్పటికే నియామకాలు చేపట్టిన కాంగ్రెస్, ఇప్పుడు జిల్లాలపై దృష్టి సారించింది. ఈ నియామకాల అనంతరం ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నూతన ఇన్‌ఛార్జ్‌లతో జూమ్ వేదికగా సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన విధివిధానాలను వారికి స్పష్టంగా వివరించారు. త్వరలోనే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేతలంతా తక్షణమే క్షేత్రస్థాయిలో విధుల్లో చేరాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

* **ఉమ్మడి జిల్లాల వారీగా నియమితులైన ఇన్‌ఛార్జ్‌ల వివరాలు:**

ఖమ్మం: వంశీచంద్‌రెడ్డి, నల్గొండ: సంపత్ కుమార్, వరంగల్: అడ్లూరి లక్ష్మణ్, మెదక్: పొన్నం ప్రభాకర్, హైదరాబాద్: జగ్గారెడ్డి, మహబూబ్‌నగర్: కుసుమ కుమార్, ఆదిలాబాద్: అనిల్ యాదవ్, కరీంనగర్: అద్దంకి దయాకర్, నిజామాబాద్: అజ్మతుల్లా హుస్సేన్, రంగారెడ్డి: శివసేన రెడ్డి

## లారా సూపర్ రికార్డు బ్రేక్ చేసే చాన్స్ వచ్చినా..

# వద్దనుకున్న దక్షిణాఫ్రికా కెప్టెన్




ప్రపంచ రికార్డుకు కేవలం 34 పరుగుల దూరంలో నిలిచి, జట్టు ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తూ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు దక్షిణాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్. జింబాబ్వేతో జరు గుతున్న రెండో టెస్టులో ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన ముల్డర్, వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా పేరిట ఉన్న 400 పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే సువర్ణావకాశాన్ని వదులుకున్నాడు. వివరాల్లోకి వెళితే, సోమవారం రెండో రోజు ఆటను 264 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ప్రారంభించిన ముల్డర్, కేవలం 297 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా దూకుడుగా ఆడి 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జట్టు స్కోరు 626/5 వద్ద ఉన్నప్పుడు అతను ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్లు ప్రకటించి క్రీడాభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తాడు. 2004లో లారా నెలకొల్పిన 400 పరుగుల రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినా, ముల్డర్ వ్యక్తిగత మైలురాయి కన్నా జట్టుకే ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌తో ముల్డర్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో దక్షిణాఫ్రికా తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా హాషిమ్ ఆమ్లా (311*)ను అధిగమించాడు.

## దేశం కోసం ఆడు... నా ఆరోగ్యం గురించి

# ఆలోచించొద్దు: ఆకాశ్ దీప్ సోదరి

* ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో 10 వికెట్లు పడగొట్టిన పేసర్ ఆకాశ్ దీప్
* ఈ ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న సోదరికి అంకితం
* తమ్ముడి విజయంపై సోదరి జ్యోతి సింగ్ భావోద్వేగ స్పందన
* తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నట్లు ఆమె వెల్లడి
* నా గురించి ఆందోళన పడకుండా దేశం కోసం ఆడమని చెప్పానన్న సోదరి
* తండ్రి, అన్నయ్య లేని లోటు తీరుస్తూ తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడని ఉద్వేగం




ఒకవైపు క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న సోదరి.. మరోవైపు దేశం కోసం ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన తమ్ముడు! ఇంగ్లాండ్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో భారత పేసర్ ఆకాశ్ దీప్ సాధించిన ఘనత, దాని వెనుక ఉన్న భావోద్వేగభరిత కథ ఇది. ఈ టెస్టులో 10 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఆకాశ్ దీప్, తన ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న తనసోదరి జ్యోతి సింగ్‌కు అంకితమిచ్చాడు. ఈ విషయంపై జ్యోతి సింగ్ స్పందిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. "ఆకాశ్ ప్రదర్శన దేశం గర్వపడేలా చేసింది. పది వికెట్లు తీయడం చూసి చాలా సంతోషపడ్డాను. ఈ కష్ట సమయంలో మా కుటుంబంలో ఆనందాన్ని నింపాడు" అని జ్యోతి సింగ్ తెలిపారు. తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నానని, కనీసం ఆరు నెలల చికిత్స అవసరమని వైద్యులు చెప్పినట్లు ఆమె వెల్లడించారు. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఎయిర్‌పోర్ట్‌లో కలిసినప్పుడు, "నా గురించి ఆందోళన పడొద్దు, దేశం కోసం బాగా ఆడు" అని మాత్రమే చెప్పానని ఆమె గుర్తుచేసుకున్నారు.మ్యాచ్ ముగిశాక ఆకాశ్ వీడియో కాల్‌లో మాట్లాడాడని, "కంగారు పడొద్దు, దేశం మొత్తం మనకు అండగా ఉంది" అని ధైర్యం చెప్పాడని జ్యోతి సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. "మా నాన్న, అన్నయ్య మరణించినప్పటి నుంచి తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడు. ఇలాంటి సోదరుడు ఉండటం చాలా అరుదు. అతను వికెట్ తీసినప్పుడల్లా మా వీధిలోని వారంతా చప్పట్లతో సంబరాలు చేసుకున్నారు" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మొదట తన అనారోగ్యం గురించి మీడియాలో మాట్లాడటం ఇష్టం లేకపోయినా, తనపై ప్రేమతో ఆకాశ్ భావోద్వేగానికి గురై ఈ అంకితం ఇచ్చాడని ఆమె వివరించారు.

## ఆయన్నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా

# 'వార్ 2'పై ఎన్టీఆర్



హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ కలిసి నటించిన సినిమా 'వార్ 2'. ఈ మూవీ అప్‌డేట్ ఇస్తూ ఎన్టీఆర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ''వార్ 2' చిత్రీకరణ పూర్తయింది. హృతిక్ రోషన్ సర్ సెట్స్‌లో ఉన్నంతసేపూ సందడిగా ఉంటుంది. ఆయన ఎనర్జీకి ఆకర్షితుడినయ్యా. ఈ సినిమా ప్రయాణంలో ఆయన్నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ సినిమా ద్వారా దర్శకుడు అయాన్ ముఖర్జీ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారు. ఈ చిత్రానికి పని చేసిన 'యశ్‌రాజ్ ఫిల్మ్స్' టీమ్‌కి బిగ్ థాంక్స్'' అని పేర్కొన్నారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. కియారా అడ్వాణీ హీరోయిన్. హృతిక్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్నారన్న ప్రకటన వెలువడిన క్షణం నుంచే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. నటనతో పాటు డ్యాన్స్ విషయంలో ఇద్దరికీ విశేష క్రేజ్ ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే డ్యాన్స్‌కు స్కోప్ ఉన్న ఓ హుషారైన పాటను రూపొందించారు. ఈ చిత్రాన్ని తెలుగులో 'సితార ఎంటర్‌టైన్‌మెంట్స్' సంస్థ విడుదల చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా 7,500 స్క్రీన్స్‌లో ఈ సినిమాని ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఆగస్టు 14న ఈ సినిమా విడుదల కానుంది.

# సినిమా

# చిరు, బాలయ్యతో..



ఈ ఏడాది ప్రారంభంలో 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ భారీ హిట్ అందుకున్న స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్.. ఇప్పుడు నెక్స్ట్ సినిమాల లైనప్ చెప్పి ఫ్యాన్స్‌లో ఫుల్‌జోష్ నింపాడు. అమెరికాలో జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకీ మామ తాజాగా ఇంట్రెస్టింగ్ విషయాలను ప్రేక్షకులతో పంచుకున్నాడు. 'త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే మెగాస్టార్ చిరు సినిమాలో గెస్టు రోల్‌లో నటిస్తున్నాను. అది కేమియో రోల్.. చాలా ఫన్నీగా ఉంటుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3'లో చేస్తున్నాను. ఇటీవల హిట్ కొట్టిన అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరోసారి మీ ముందుకు వస్తున్న. వీటన్నింటితో పాటు మరో భారీ ప్రాజెక్ట్‌లో నందమూరి బాలయ్యతో ఓ మల్టీస్టారర్ చిత్రం ఉండబోతుంది' అని వెంకీ అనౌన్స్ చేశాడు. అయితే, ఈ సినిమాను ఎవరు డైరెక్ట్ చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది. ఇక పెద్ద హీరోల మల్టీస్టారర్ చిత్రం కోసం టాలీవుడ్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## డాన్ సరసన

# పీసీ?

హాలీవుడ్ తార ప్రియాంక చోప్రా డాన్ సినిమాలో నటించబోతోందనే చర్చ సాగుతోంది. బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ 'డాన్' సిరీస్ నుంచి 'డాన్ 3'కి రంగం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈసారి 'డాన్' గా రణవీర్ సింగ్ బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటికే కొన్ని నెలలుగా పర్హాన్ అక్తర్ ఈ ప్రాజెక్ట్ పైనే పని చేస్తున్నాడు. ఈ సారి 'డాన్' తో రొమాన్స్ చేసే హీరోయిన్ల విషయంలో చాలా మంది పేర్లు వినిపించాయి. ఈ నేపథ్యంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా పేరు కూడా తెరపైకి వస్తోంది. పర్హాన్ ఆమెతో కూడా చర్చలు జరుపుతున్నాడనే టాక్ ఉంది. పీసీ ఎంట్రీ ఇస్తే గనుక డాన్ ఇమేజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ప్రియాంక చోప్రా హాలీవుడ్ లో ఫేమస్ అయిన నటి కాబట్టి అంతర్జాతీయంగానూ 'డాన్ 3'ని కనెక్ట్ చేసే అవకాశం ఉంటుంది. దీనిపై ప్రియాంక నుంచి మాత్రం ఇంకా ఎలాంటి గ్రీన్ సిగ్నల్ రాలేదని సమచారం. వచ్చే ఏడాది జనవరిలో షూటింగ్ ప్రారంభించాలని సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇంతకూ ఈ ప్రాజెక్టుకు పీసీ ఓకే చెబుతుందా? లేదా..? అన్నది ఆసక్తికరంగా మారింది.





”

పూజా హెగ్డే ఈ ఆకర్షణీయమైన షాట్‌లో అద్భుతంగా ఉంది, ప్రతి చూపులోనూ చక్కదనం మరియు ఆకర్షణను ప్రసరింపజేస్తుంది. ఆమె అప్రయత్నంగా అందాన్ని పెంచేది కనీస నల్లటి దుస్తులు, సాంప్రదాయ చెవిపోగులు మరియు సహజంగా మెత్తటి ఉంగరాల జుట్టు. సూక్ష్మమైన బిండి మరియు దోషరహిత మేకప్ ఆమె ఆధునిక రూపానికి అందమైన భారతీయ స్పర్శను జోడిస్తుంది.

# ఒంటరి పోరాటం



'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నటి తారా సుతారియా. చివరిగా ఆమె నటించిన సర్వైవల్ థ్రిల్లర్ 'అపూర్వ' 2023లో విడుదల కాగా.. ప్రస్తుతం 'ఆవారాపన్ 2' కోసం సిద్ధమవుతోంది. అయితే ఇండస్ట్రీలో తన సినీ ప్రయాణం 6 సంవత్సరాలు కంప్లీట్ అయ్యిన సందర్భంగా తారా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. పరిశ్రమలో తన పోరాటంపై మాట్లాడుతూ ఔట్ సైడర్ గా తాను ఒంటరిని అయ్యానని తెలిపింది. ఒకానొక దశలో తనకు మార్గనిర్ధేశనం చేసే సరైన వ్యక్తి కావాలని అనిపించినట్టు వెల్లడించింది. 'నేను సినిమాల్లో కెరీర్ ప్రారంభించినప్పుడు, నాకు పరిశ్రమలో చాలా మంది తెలియదు. చాలా విషయాలకు అలవాటు పడటానికి టైం పట్టింది. ఇక్కడ నేను ఒంటరిపోరాటం చేస్తున్నట్టు అనిపించింది. నాకు మార్గదర్శకత్వం ఉంటే బాగుండు అని నేను కోరుకునే సందర్భాలు చాలా ఉన్నాయి. ఇండస్ట్రీ లోపలి నుంచి నాకు ఎవరైనా సహాయం చేయగలిగితే బాగుండేది. ఇన్ సైడర్స్ కి చాలా విషయాలు వర్కవుట్ అవుతాయి' అంటూ చెప్పుకొచ్చింది. ఇక తారా సుతారియా ఇటీవలే తన మాజీ ప్రియుడు, ప్రాణ స్నేహితుడు ఆధార్ జైన్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.